సీఎం కేసీఆర్‌తోనే గిరిజనులకు రాజ్యాధికారం

- ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల
- తండాల్లో ఇంటింటి ప్రచారం

బొట్లగడ్డతండాలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

భూత్పూర్, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్‌తోనే తండాల్లో గిరిజనులకు రాజ్యాధికారం సాధ్య మైనదని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. బుధవారం ఆమె మున్సిపాలిటీ పరిధిలోని వాల్యతండా, అమృతండా, మీత్యాతండా, బొట్లగడ్డతండా, చెర్లతం డాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గిరిజనులను ఓట్ల కోసమే వాడుకున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తండాల్లో తండా వాసులకే రాజ్యాధికారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. పట్టణాల్లో ఉండే ఆదునిక సౌకర్యాలను తండాల్లో కల్పిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా వాల్యా తండాల్లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన బాలకృష్ణను ఆమె సన్మానించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని, మూడవసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె కోరారు. ఆలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహా గౌడ్, సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీని వాస్‌రెడ్డి, బాల కోటి, వసంత, కృష్ణవేణి, నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, సాయిలు, మనెమోని సత్యనారాయణ, గోప్లాపూర్ సత్యనారాయణ, రాముర థోడ్, అజీజ్, వెంకట్రాములు, శంకర్‌నాయక్, గోపాల్‌నాయక్, ఆంజనేయులు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

మార్కెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట,అక్టోబర్18: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను బుధవారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణంలో వివిధ వార్డుల్లో మండల బీఆర్ఎస్ నాయకులు గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సౌభాగ్య పథకం, రూ.400లకే గ్యాస్ సిలిండర్, రూ. 3016 పింఛన్‌ను విడుతల వారిగా రూ. 5016 అందిస్తారన్నారు. ఇవే కాకుండా రైతుబంధు పథకాన్ని రూ.16వేలు చేయడం మరెన్నో సంక్షేమ పథకాలను ఈ మ్యానిఫెస్టోలో రూపొందించామన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతవుతాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మా ,మహేశ్వరి, సంధ్య, కొండారెడ్డి, రాములుయాదవ్, ఖాజమైనుద్దిన్, రామ్మోహన్‌రెడ్డి, తిరుపతయ్య, జెఎం మిసేక్, సుభాష్, రవీందర్‌రెడ్డి, భీమ ప్రసన్నలక్ష్మి, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీని వాసులు, శ్రీనుజీ, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై

ఆత్మకూరు, అక్టోబర్ 18: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడికి అప్పగించారు. మండలంలోని ఆరెపల్లికి చెందిన వడ్డె వాటి రాంచందర్ ఆగస్టు 30న ఆత్మకూరు నుంచి ఆరెపల్లికి బైక్‌పై వెళ్తుండగా సెల్‌ఫోన్ పడిపోయింది. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోగా పోలీసులు హైదరాబాద్‌లోని బోరబండలో సెల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించి రికవరీ చేశారు. బుధవారం ఎస్సై నరేందర్ బాధితుడు రాంచందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగలించబడ్డా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే వీలైనంత త్వరగా గుర్తించి రికవరీ చేయనున్నట్లు తెలిపారు.

బెల్ట్ షాపుపై దాడి, మద్యం సీజ్

అమరచింత, అక్టోబర్ 18: మండల పరిధిలోని చంద్రనాయిక్‌తండా లో బుధవారం బెల్టు షాపులపై దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మదాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

దేవరకద్రలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరద్ర, అక్టోబర్ 18: నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ఎంపీపీ రమాదేవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగరం గ్రామంలో ఎంపీపీ, మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడి ఆధర్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గత పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి చెక్‌డ్యాంలు నిర్మించడంతో మండలంలో భూగర్భజలాలు పెరిగాయన్నారు. ఈ సారి ఎన్నికలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, నాయకులు ఉమ్మిగారి వెంకటేశ్, కొండశ్రీని వాస్ రెడ్డి, ఉస్కిల వెంకట్రాములు, చాల్మారెడ్డి, కుర్వ రాము, యుగేందర్ రెడ్డి, నగేశ్, రాధాకృష్ణ, పురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో...

మదనా పురం, అక్టోబర్ 18: మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గాన్ని గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసి చూపించారన్నారు. త్వరలో జరిగే న్నికల్లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, నాయకులు వాసురెడ్డి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ రంగన్న, రాములు, అశోక్, మనోజ్‌కుమార్, చంద్రయ్య, వెంకటేశ్ యాదవ్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై నమ్మకం ఉంచాలి

కొత్తకోట,అక్టోబర్18: ప్రజల కోసం 24 గంటలు విధులు నిర్వహించే పోలీసులపై నమ్మకం ఉంచాలని రైల్వే పోలీసు సీఐ మురళీకృష్ణ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ నుంచి గుంతకల్ వరకు పది మంది సభ్యులతో చేపట్టిన సైకిల్ యాత్ర సాయంత్రం కొత్తకోటకు చేరు కోగా ఎస్సై మంజునాథ్‌రెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని యాత్ర మూడు రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐలు దీనయ్య, రమేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, గోపి, అక్బర్, కుమార్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం

మదనా పురం, అక్టోబర్ 18 : సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాదించిన మండల కేంద్రానికి చెందిన శంభు వెంకట ప్రసాద్ పల్లవి దంపతుల కుమారుడు భానుతేజను బుధవారం సామాజిక వేత్త మాదంశెట్టి భానుప్రకాశ్ లక్ష్మిశ్రీ దంపతులు ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపిస్వామి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, వెంకట ప్రసాద్, భాస్కర్, నరేందర్, లక్ష్మిశ్రీ, సుధా రాణి, పల్లవి, పద్మ, సత్య ప్రణవ్, సాయిపృథ్విక పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

ఆత్మకూరు, అక్టోబర్ 18: పోలీస్‌స్టేషన్‌లో యువకుడికి గాయాలైన ఘటన పట్టణంలో చోటుచేసుకున్నది. మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన ధాకమ్మ బుధవారం తన కొడుకు నుంచి రక్షించాలంటూ పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు ధాకమ్మ కుమారుడు విజయ్‌ని ఠాణాకు రప్పించారు. ఇంటి జాగా విక్రయించే విషయంలో తన మాట వినకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చిందనే కోపంతో విజయ్ మద్యం మత్తులో ఠాణాలోనే తల్లిపై దాడిచేసేందుకు యత్నించగా కానిస్టేబుల్ అడ్డుకున్నాడు. ఈ క్రమంలో విజయ్ కాలుజారి కిందపడంతో తలకు గాయమైంది దీంతో పోలీసులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించినా మద్యం మత్తులో చికిత్స చేయించుకునేందుకు నిరాకరించడంతో ప్రజాప్రతినిధులు కలుగజేసుకొని వైద్యం అందేలా చేశారు.

టెంకాయ, లడ్డూ విక్రయానికి వేలం

మక్తల్ అర్బన్,అక్టోబర్18: పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో టెంకాయలు, లడ్డూ, పులిహోర విక్రయాల కోసం బుధవారం వేలం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల యంలో ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఒక సంవత్సరం గాను టెంకాయలు , లడ్డూ, పులిహోర విక్రయనికి వేలం నిర్వహించగా టెంకాయలను మక్తల్‌కు చెందిన డీ.లక్ష్మి రూ.3,91,000 దక్కించుకుంది. ప్రసాదాలు రూ.70,600కు కాకర్తపాడు గ్రామస్తుడు వీరాంజనేయులు దక్కించుకున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ దర్మకర్త భీమాచారి ఆలయ అర్చకులు ప్రాణేశ్ చారి, అర విత్ ఆలయ సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవీగా అమ్మవారు

మదనాపురం పెద్దమ్మవారి శాలలో గాయత్రీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు...

అమరచింత, అక్టోబర్18: మండల కేంద్రంలోని కాళికామాత ఆల యంతో పాటు వివిధ గ్రామాల్లోని ఆలయ వద్ద నెల కొల్పిన అమ్మవారు బుధవారం అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

ఆత్మకూర్‌లో...

ఆత్మకూరు, అక్టోబర్ 18: మండలం వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల్లో దుర్గామాత వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వర్ణకార సంఘం మండపంలో మహిళలు కుంకుమార్చన చేశారు. హనుమాన్ నగర్‌లోని స్ఫటిక లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు. కోట్ల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మహిళలు పెద్దసంఖ్యలో బతుకమ్మలు ఆడిపాడారు. పూజా కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల ఉత్సవ కమిటీల ప్రతినిధులు, సద్భక్త బృందాలు పాల్గొన్నారు.

గాయత్రీదేవీగా...

మదనా పురం, అక్టోబర్18 : మండల కేంద్రంలోని పెద్ద అమ్మవారి శాల, చిన్న అమ్మ వారి శాలలో నెల కొల్పిన దుర్గాదేవికి విశిష్ట పూజలు కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారి గాయత్రీదేవిగా అలంకరించి పంచామృతాభిషేకాలు, సహస్ర, అష్టోత్తర నామాలతో మహిళలు కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఆలయ ప్రధాన అర్చకులు గోపిస్వామి, మాదంశెట్టి భానుప్రకాశ్, లక్ష్మిశ్రీ , శంభు వెంకట ప్రసాద్ , పల్లవి, లగిశెట్టి కిష్టయ్య, సుధా రాణి, లగిశెట్టి నరేందర్ , పద్మ, మాదంశెట్టి భాస్కర్, శ్రీదేవి, ప్రసన్నలక్ష్మి, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

లక్షీదేవీగా ...

కొత్తకోట,అక్టోబర్18: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరీ మాతను బుధవారం మహాలక్ష్మి దేవీగా అలంకరిం చారు. అంబభవానీ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరిం చారు. దత్త కోటిలింగేశ్వర ఆలయంలో జ్ఞానాంభికను లలితా దేవిగా అలంకరించి మహిళలు కుంకుమార్చన చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మహేశ్వర్, కండక్టర్ శేఖరయ్య, చంద్రకాంత్, రాజు, విజయ్, ముంతశివ, గుంత సురేష్ తదితరులు పాల్గొన్నారు.